నాకు ఇవాళ ఎంతో ఆనందంగా ఉంది. మాటల్లో చెప్పలేను.. మనసు సంతోషంతో చిందులేస్తున్నది. ఒక చోట నిలువలేనంటున్న నా కాళ్లు. అలజడిగా వున్న నా కళ్లు. తొందర పెడుతున్న ఒళ్లు. ఎలా.. ఎలా... ఎలా.. తెలుపను. అసలు నాకేమైనదో నాకే తెలీని తొట్రుపాటు.

# గౌతమి

డాక్టర్ ఈడ్పుగంటి పద్మజారాణి

ఆ వూరు వెడుతున్నానంటేనే మహా ఇదిగా ఏదోగా ఉంది. గుండె గొంతులోకి వచ్చిన ఫీలింగ్. మాటలు రావటం లేదు. నా కళ్లల్లో మెరపు కొట్టొచ్చినట్లుగా కనపడుతోంది. అస్సలు స్తిమితంగా లేను. ఏదో ఏదో తెలియని వెరైటీ అనుభూతి. అసలు నాకేమయ్యింది. ఆ అనుభూతి నిర్వచనానికి అందనిది, మాటల్లో వర్ణించలేనిది. అనుభవిస్తే గాని రానిది. అసలు ఇంత కాలం ఎందుకు నేను అక్కడికి వెళ్లలేదు? తనని అసలు ఎందుకు చూడలేదు? ఎవరి వల్లనైనా నేను బాధపడితే అది వారికీ, నాకు మధ్య జరిగిన ఘర్షణ. మధ్యలో తానేం చేసిందని తనతో దూరంగా నేను వుంటున్నాను? తనతో నా ఫీలింగ్స్, తన సమక్షంలో నా స్పందన, అనుభూతులు, తనతో నేను నాకుగా పంచుకున్న మూగబాసలు ఎలా మరువగలను? అసలు తనకు ఎలా దూరంగా వున్నాను? ఇపుడు మాత్రం అసలు ఊరు కదిలేవాడినా? కానీ అక్కడ అర్జెంటుగా మా మేనేజర్ గారబ్బాయి వివాహం కనుక వెళ్లక తప్పటం లేదు.


ప్రొద్దున్న మా మేనేజర్‌గారు నన్ను పిలిచి, "చందూ... నీవు రేపు రాత్రి మా అబ్బాయి పెళ్లికి ఫలానా వూరు రావాలి" అని తాను ఇవాళ ఫేమిలీతో కారులో వెడుతున్నానని చెప్పేసరికి, యధాలాపంగా తల వూపినా, ఆ తరువాత నా నోట మాట రాలేదు. నేను నిన్నటి దాకా బొంబాయిలో ట్రెయినింగ్‌కి వెళ్లి వచ్చాను. ఇక్కడ అసలు ఏం జరిగిందో తెలియదు. మా మేనేజర్‌గారికి నేనంటే చాలా అబిమానం. నెల రోజుల బట్టీ ట్రెయినింగ్‌లో వుండటం వలన ఇక్కడ జరిగిన సంగతులు అంటే మా మేనేజర్ గారబ్బాయి పెళ్లి సంబంధం కుదరటం వగైరా నాకేం తెలియదు. ఏ వూరు అయితే నేను వెళ్లకూడదని నిర్ణయించుకున్నానో.. ఎక్కడైతే నా అన్నవారు అందరూ దూరం అయినారో.. అన్నీ మరచిపోవాలని వేరే రాష్ట్రంలో బ్రతుకుతున్న నాకు, పది సంవత్సరాల తరువాత, ఆయన చెప్పిన వూరి పేరు శరాఘాతంలా తగిలింది. ఏ జ్ఞాపకాలు నన్ను చిత్రవధ చేస్తాయో ఆ వూరు వెళ్లాలి... వెళ్లక తప్పదు. కొన్ని సార్లు జీవితంలో వద్దు అనుకున్న మనుష్యులతోనే మాట్లాడాలి. వెళ్లవద్దు... అనుకున్న చోటికే వెళ్లాలి. అదే జీవితం అంటే.. దాన్నే మనం రాజీపడటం అని అంటాం. నేను ఇపుడు అదే పని చెయ్యాలి. మా మేనేజర్‌గారి అబ్బాయి పెళ్లికి వెళ్లక తప్పదు కనుక.

కాని చిత్రంగా తనని చూడాలని, మనసు ఉబలాటపడింది. అక్కడ ఎవరున్నా... లేకున్నా తాను తప్పక వుంటుందనే బలీయమైన వుద్దేశ్యం, తనని చూడాలని, తన దగ్గర సేద తీరాలని, నా బాధలను తనతో పంచుకోవాలని, గతాన్ని నెమరు వేయలేకపోయినా, భవిష్యత్తుని పంచుకోలేకపోయినా, వర్తమానాన్ని తనతో కొంతైనా గడపాలని గట్టిగా నిర్ణయించుకున్నాను.

అవును.. నిజం... తానుందనే నాకు ఎక్కడో మనసు పొరల్లో దాగిన అనుభూతి, ప్రేమ నన్ను ఆ వూరు లాక్కెడుతున్నాయి.

** ** **

తను ఏమీ మారలేదు. ఆ అందమూ ఇసుమంతైనా తగ్గలేదు. ఇంకా కొత్త అందాలు వచ్చాయి. నేను చూసినప్పటికీ, ఇప్పటికీ అదే ఒరవడి. అదే గంభీరం. అన్నీ అంతే. దూరాన్నించి తనని అలా చూస్తూ వుండిపోయాను. తన దగ్గర కెళ్లాలని, అక్కడే కూర్చోవాలని, మనసారా సేదతీరాలని, బాధలు వెళ్లగక్కాలని ఎంతో ఎంతో వుంది. నా మూగబాసలు విని తానేం చెపుతుంది? గంభీరంగా నవ్వుతుందా? జీవితకాలం నాతో నువ్వేం చెప్పినా నేను నాలోనే దాచుకుంటానని అభయం ఇస్తుందా? పిచ్చివాడిలా చూస్తుందా? ఇంకా మారలేదా? అని అంటుందా? అసలు నేను మారిపోయానా? ఏమో, నాకే తెలియటం లేదు. కానీ తాను అస్సలు మారినట్లుగా నాకైతే అనిపించటం లేదు, ఎంత పరిశీలనగా చూసినా!



అదే చల్లదనం తన దగ్గర, అదే చిలిపి గలగలలు, తనని స్పృశిస్తే నా వేదన తగ్గుతుందా? తనలో పది నిముషాలు ఐక్యం అయితే వేడిసెగలు తగ్గుతాయా? తాను చాలా చాలా మంచిది. అందానికి నిర్వచనం, చాలా సహనం ఎక్కువ. నా చిన్నప్పటి నుంచి బాల్యమిత్రురాలే. ఎన్నడూ నాపై కోపగించుకోలేదు. అందరికీ తాను ఇష్టమైన ఆరాధ్యదేవత. స్నేహితులతో కలసి అనేకమార్లు తానున్న ప్రదేశానికి తనని చూడాలని వచ్చేవాడిని. తన సొంత వూరు మహారాష్ట్ర. తనకి ప్రాంతీయ, జాతి, మత బేదాలు లేవు. అందరినీ అభిమానంగా చూసేది. చాలా పవిత్రమైన వ్యక్తి. మా ఇంటికి తానుండే ప్రదేశం చాలా దగ్గర. నాకు అమ్మ, నాన్న చనిపోయినపుడు నా అనుకున్న వ్యక్తిగా తననే నేను భావించి తన దగ్గరకు వచ్చి కన్నీరు పెట్టుకున్నాను. అంతటి బాధలో తన స్పర్శే పెద్ద ఓదార్పు. మనసు గడబిడగా వున్నప్పుడు తన సామీప్యంలో కూర్చుంటే తన మీద నుంచి వచ్చే గాలిలో వింత పరిమళాలు, ఆపలేని కన్నీరు వచ్చినపుడుతనలో 'ఐక్యం' అయితే అదే నా వెన్ను తట్టి ధైర్యం చెప్పిన సందర్భాలు, ఎటువంటి సమయం అయినా నన్ను రావద్దు అనకుండా పిలిచిన వైనం.. ఇలా ఏదని మరువగలను? ఎన్నని చెప్పగలను. ఎలా





# నిద్రలో నడక



ఇటీవల యువతలో నిద్రలో నడిచే లక్షణం ఎక్కువైపోయిందని వైద్యబృందాలు అంటున్నాయి. చాలా గాఢనిద్రలో వున్నప్పుడు మాత్రమే ఇలా నడిచే జబ్బు వస్తుందట. ఈ రకం నిద్రను 'స్లో వేవ్ స్లీప్' అంటున్నారు.

సాధారణంగా నిద్రించేటప్పుడు నాలుగో వంతు తప్పకుండా గాఢనిద్రే పడుతుంది. కానీ వయసు పైబడుతున్న కొద్దీ, ఈ గాఢ నిద్రా కాలం తగ్గుతూ వస్తుంది. ఈ కారణం చేతనే, యువతలోనూ, చిన్నపిల్లల్లోనూ నిద్రలో నడిచే జబ్బు కూడా అధికంగా వుంటున్నది.

మరిలా నిద్రలో నడుస్తున్నప్పుడు ఏం చేస్తారు? కొందరు తింటారు, ఇక కొందరు బట్టలు మార్చుకుంటారు, మరి కొందరు కారు నడుపుతారు (ఇలా నిద్రలో కార్లు నడిపి ప్రమాదాలకు గురైనవారూ వున్నారు). మరి హత్యలు జరుగుతాయా? పోయినేడాది జూల్స్ లో అనే వ్యక్తి, తన తండ్రినే హత్య చేశాడు. నిద్రలో చేసిన హత్య అని అమెరికా కోర్టులో చెప్పాట్ట. ఆ హత్య జరుగుతున్న సమయంలో, తన చేతులకు ఏర్పడ్డ గాయాలను జూల్స్ దాచలేదు. "మా ఇద్దరి మధ్యా ఎప్పుడూ సత్సంబంధాలే వుండేవి. నాకు బాల్యం నుంచే నిద్రలో నడిచే అలవాటుంది. కానీ, ఇప్పటి వరకూ ఎలాంటి సమస్యలూ తలెత్తలేదు" అని వాదించాట్ట. ఈ కేసింకా ముగియలేదు.




# ముద్రలకు వాడే పదార్థం

పోస్ట్ ఆఫీసుల్లో ముద్రలు చూస్తుంటాం. వాటి కోసం లక్క అనే ఎర్రని పదార్థాన్ని వాడుతారు. అది ఎక్కడి నుంచి వస్తుంది? చెట్ల నుంచా లేక మరెక్కడ ఉత్పత్తి అవతుంది? పురుగుల నుంచట. ఆశ్చర్యంగా వుందా? నిజమండీ. లక్క పురుగు తన శరీరం చుట్టూ భద్రత కోసం వేసుకునే రక్షణకవచమే ఈ పదార్థం. ఎన్నో పురుగులు చెట్ల కొమ్మల్లో వుంటున్నప్పుడు ఆ కొమ్మలు సైతం ఎర్రని వాటిలా కనిపిస్తుంటాయి. మన ఆదిలాబాద్ జిల్లాలో ఈ లక్క సేకరణ బాగా సాగుతోంది.

వివరించగలను? తనని చూసి నేనే గిల్టీగా దూరంగా ఆగిపోయాను. నాకీ వూరిలో ఎవరూ లేరు. అది వాస్తవమే. కానీ తానుందని ఎందుకు మరచిపోయాను? అంటే తాను నాకు ఏమీ కాదనా? ఇది అవాస్తవమేగా!

ఎందుకో ఇంక ఆగలేకపోయాను. పరుగు పరుగున తన దగ్గరికి పరుగెత్తాను. అలాగే నన్ను చూస్తున్నది. ఇది భ్రమ.. భ్రాంతి కాదు.. వాస్తవం! తన పాదాల వద్ద కూలిపోయాను. వెక్కివెక్కి ఏడ్చాను. నా గుండెల్లో ఇన్ని సంవత్సరాలుగా కరడు గట్టిన వేదన అంతా పొంగి పొంగి బయటకి ఉప్పెనలా తంతోంది. ఏదో చెప్పాలి. ఎన్నో చెప్పాలి. నా అనుభూతులు పంచుకోవాలి. కానీ నా బాధంతా కన్నీటి రూపంలో ఆగకుండా జలజల రాలుతోంది. ఏదో చెప్పాలని ఉబలాటం. కానీ చెప్పలేని మాటలు రాని హృదయ వేదన ఏంటిది? దీన్నేమంటారు? గుండె గొంతులో కొట్టుమిట్టాడుతున్నది. గుండె బరువు ఘడియ ఘడియకి పెరిగిపోతోంది. మాటలు పెకిలి రావటంలేదు. తాను అర్థం చేసుకోదా? కోపగించుకుంటుందా? ఇన్నాళ్లు నేను గుర్తు రాలేదా.. అంటుందా? అనదు. తన మనసు నాకు బాగా తెల్సు నాకీ ప్రపంచంలో తెలిసిన అతి సహనవంతురాలు. అందాల సెలయేరు, విశాలహృదయురాలు. గంభీరానికి చిరునామా తానే!



తానే నన్నీ నాడు మళ్లీ ఈ వూరు తెచ్చింది. నా మనస్సు తేలికపడేదాక తన దగ్గర ఏడుస్తూనే ఉన్నాను. తనతో నా జ్ఞాపకాలు తిరిగి తిరిగి ఆశ తీరా నెమరువేసుకున్నాను.

తనని అలా చూస్తూనే ఉన్నాను. పౌర్ణమి వెన్నెల వల్ల చంద్రుని కాంతిలో అత్యద్భుతంగా మెరసిపోతోంది. ఎన్ని బాధలైనా తనని చూస్తే మరచిపోవచ్చు. ఎన్ని గంటలైనా సెకనులుగా ఇట్టే గడచిపోతాయి. ఎవరూ లేరు. అన్న మాటని సైతం మరచి తానే సర్వస్వం అన్న భరోసా ఆమె సామీప్యంలో పొందగలగవచ్చు.

ఆమెలో ఏదో మత్తు వుంది. చాలా గమ్మత్తు వుంది. ఇతరులని చిత్తు చేసే అద్భుతమైన కిక్కు వుంది. ఆమె సమీపంలో ఏదో చల్లని గిలిగిలి ఉంది. ఆమె స్పర్శలో నరాలు జివ్వున లాగుతాయి. ఎన్ని బాధలో ఆమెతో పంచుకున్న.. కొద్దిసేపటికే ఉపశమనం కలుగుతుంది. అందుకే రావాలి ఆమె దగ్గరికి. నేను కాదు ఎవరూ ఆమెని మరవలేరు. అందరూ ఆమెకి దాసోహం చెప్పి తీరాలి. ఆమెలో మాటల్లో చెప్పలేని ప్రత్యేకతలు కోకొల్లలు. ఎన్ని సంవత్సరాలు గడిచినా వన్నె తరగని ఆ అందాల నా మురిపాల గౌతమి... అదే గలగల పారుతున్న గోదావరి.. రాజమండ్రి పట్టణంలో వున్న నా "గోదావరి నది!" ●